**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.03.08.2018.**

# వరకట్న హత్య కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన**క్రైం.నెం.689/2009 సెక్షన్ 498-ఎ, 304(బి)** ఐ.పి.సి. కేసులో నిందితుడైన **విజయవాడ, అశోక్ నగర్, కాకతీయ బజార్, శ్రీనివాస అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.5కు చెందిన కొండపల్లి శివనాగ సాయి(35)**కు ది.03.08.2018న మహిళా సెసన్స్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితులకు 7 సంవత్సరాల కఠినకారగార జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమాన విదిస్తూ కోర్టు తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాది కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, రాయనపాడు గ్రామానికి చెందిన కాటమనేని వెంకటేశ్వర రావు గారు తన కుమార్తెను, కృష్ణా జిల్లా, ఆగిరిపల్లికి చెందిన కొండపల్లి మాదవరావు గారి పెద్దకుమారుడు అయిన పై నిందితునకు ది.06.08.2009వ తేదిన తన కుమార్తె అయిన కొండపల్లి వాహినిని ఇచ్చి పెద్దల సమక్షంలో రాయనపాడు రైల్వే ఇన్స్టూట్‌లో వివాహం జరపించినారు. వివాహ సందర్భంగా పై నిందితునకు ఒక ఎకరం పొలం, పెళ్ళి కర్చులకు రెండు లక్షల రూపాయిలు, 25 కాసుల బంగారం, ఆడ పడుచుకు రూ.25 వేలు కట్నం, లక్షరూపాయిలు విలువ చేసే సామాగ్రిని వరకట్నంగా ఇచ్చినారు. పై నిందితుడు పెళ్ళి అయిన మూడు నెలల వరకు బాగుగానే కాపురం చేసి ఆ తరువాత తనకు కట్నంగా ఇచ్చిన ఎకరం పొలమును అమ్మి డబ్బులు తీసుకుని రమ్మని ప్రతి రోజు త్రాగి వచ్చి తన భార్య అయిన వాహినిని మానశికంగా, శారిరకంగా హింసించడం జరిగింది. తన భర్త పెట్టే బాదలను గురించి తన తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియపరచి బాదపడుచుండేది, నిందితుడు మరియు అతని తల్లిదండ్రులు కూడా ఫిర్యాదికి ఫోన్ చేసి పొలం అమ్మి డబ్బులు తీసుకుని రావాలని లేక పోతే మీ అమ్మాయిని చంపివేస్తామని నిందితుడు మరియు అతని తల్లిదండ్రులు ఫోన్ చేసి బెదిరించేవారు, ఫిర్యాది పంట అయిన తరువాత పొలం అమ్మి డబ్బులు తీసుకుని వస్తాను అని చెప్పుతుండేవాడ. ఈ క్రమంలో నిందితుడు తన భార్యను మీనాన్న ఎప్పుడు పొలం అమ్మి డబ్బులు తీసుకుని వస్తాడని ప్రతి రోజు క్రూరంగా హింసిస్తూ ఉండేవాడు. ది.20.12.2009వ తేదిన రాత్రి 11.30 గంటల సమయంలో నిందితుని పెద్దనాన్న అయిన కొండపల్లి వెకటరావు ఫిర్యాదికి ఫోన్ చేసి మీ యమ్మాయి వంట గదిలోనికి వెళ్ళి తలుపు వేసుకున్నది ఎంత పిలిచినను పలుకటలేదు మీరు వెలనే బయలు దేరి రండి అని చెప్పగా ఫిర్యాది వెంటనే బలయలు దేరి తన కూతురు ఉంటున్న ఇంటికి అర్ధరాత్రి 1 గంటకు రాగా వంట గదిలో తన కూతురు అయిన వాహిని ఫ్యాన్‌కు చున్నితో ఉరి వేయబడి వ్రేలాడుతున్నది. అంతట తన కుమార్తె మృతికి కారణం తన అల్లుడు అదనపు కట్నం కొసం చంపి ఉరివేసి ఉంటాడని బావించి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ పి.మురళీరామ కృష్ణ గారు కేసు నమోదు చేయగా సెంట్రల్ ఏ.సి.పి శ్రీ ఆవుల సాంబ శివ రావు గారు దర్యాప్తు చేయడంజరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన **విజయవాడ, అశోక్ నగర్, కాకతీయ బజార్, శ్రీనివాస అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.5కు చెందిన కొండపల్లి శివనాగ సాయి(35)**పై కేసు నిరూపించ బడటంతో, మహిళా సెషన్స్ కోర్టు శ్రీమతి బబిత గారు, ఈ రోజు అనగా ది.03.08.2018న నిందితునకు 7 సంవత్సరాల కఠినకారగార జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమాన విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 14 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---